స్ఫూర్తిప్రదాత కాళోజీ


జిల్లాకేంద్రంలో కాళోజీకి నివాళులు అర్పిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో ప్రజాకవి కాళోజీ జయంతి ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఓడీ సంధ్యారాణి పూలమాల వేసి నివాళి అర్పించారు. అధ్యాపకులు రవీందర్, తిరుపతయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని న్యూరిషి పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, చైర్మన్ చంద్రకళా వెంకటయ్య, డైరెక్టర్స్ పూజితా మోహన్‌రెడ్డి, శిరీష ప్రవీణ్, సాయి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజేందర్‌ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్, పద్మ, అనురాధ, లక్ష్మి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సుభాషిణి, స్వరూప, రాఘవేందర్, మారెప్ప పాల్గొన్నారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ట్రాన్స్ కో ఎస్ఈ రమేష్, విద్యుత్ ఉద్యోగులు సోమవారం కాళోజీ జయంతి సందర్భంగా విద్యుత్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్ఏఓ చీమపల్లి, డీఈ గోపికృష్ణ, గంగాధర్, వెంకట్, నారాయణ పాల్గొన్నారు.

జడ్చర్ల: కాళోజీ నారాయణరావు స్ఫూర్తి ప్రదాత అని హెచ్ఎం మల్లయ్య అన్నారు. సోమవారం పెద్ద ఆదిరాల జెడ్పీహెచ్ఎస్‌లో కాళోజీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు నర్సిములు, నార్యానాయక్, లక్ష్మి పాల్గొన్నారు.

నవాబుపేట: మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ నాన్యనాయక్, డీటీ గాయత్రి, ఆర్ఐ కిరణ్, సౌజన్య, శ్రీను పాల్గొన్నారు.

గండేడ్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వేడుకల్లో ఇన్‌చార్జీ హెచ్ఎం జనార్దన్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, పుష్పలత, కళ్యాణి, రాములు, శ్రీనివాస్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కాళోజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఉద్యోగులు నివాళులర్పించారు. ఏఎంసీ జె.పవన్‌కుమార్, మేనేజర్ వెంకటేశ్వరరావు, ఎంఈ యు.బస్వరాజ్, ఏసీపీ జోత్స్నాదేవి, ఆర్ఐ ముజీబుద్దీన్ పాల్గొన్నారు.


గండేడ్‌లో..


పాలమూరు మున్సిపల్ కార్యాలయంలో ..


పెద్ద ఆదిరాలలో..


పీయూలో..


జిల్లాకేంద్రంలోని న్యూ రిషి పాఠశాలలో

నాటక ప్రదర్శన



జడ్చర్ల టౌన్: కాళోజీనారాయణరావు జయంతి పురస్కరించుకుని సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినులు భువన విజయం లఘునాటక ప్రదర్శన చేశారు. ముందుగా కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. హెచ్ఎం లక్ష్మి, భాషోపాధ్యాయులు రాంచంద్రయ్య, కావలి కృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ భాషా పితామహుడు కాళోజీ



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): తెలంగాణ యాస, భాషకు కాళోజీ నారాయణరావు పితామహుడు అని కలెక్టర్ విజయేందిర అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవ కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన రచనల ద్వారా ప్రజల్లో రాజకీయ, సామాజిక చైతన్యం తీసుకురావడమే కాకుండా.. స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని.. సామాన్య ప్రజల కోసం పనిచేసిన మహా వ్యక్తి అన్నారు. కాళోజీ రచించిన నా గొడవ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందని, సామాన్యుడే నా దేవుడు అనే నినాదం ఆయనదని పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశాని దన్న స్ఫూర్తితో జీవితమంతా తెలంగాణకు అంకితం చేశారని కొనియాడారు. అలాంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, డీఆర్ఓ రవికుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, డీఆర్‌డీఓ నర్సింహులు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చెరువులు, కుంటలు కాపాడాలని వినతి

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు, కుంటలు కాపాడాలంటూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ విజయేందిరకు నాయకులు వినతిపత్రం సమర్పించారు. నల్లగుంట, ఊరకుంట తదితర చోట్ల అక్రమణలు జరుగుతున్నాయని వివరించారు. నల్లగుంటలో 60, 70ఏళ్ల నాటి సమాధులు తొలగించారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ తగు చర్యల నిమిత్తం అధికారులను ఆదేశించినట్లు ఐక్యవేదిక కన్వీనర్ తెలుగు సత్తయ్య వివరించారు. చాంద్‌ఖాన్, ఇంజనీర్ నర్సింహులు, ఉదయమిత్ర, అనీల్‌కుమార్, నయీమోద్దిన్ తదితరులు ఉన్నారు.

పీజీ పరీక్షలు వాయిదా వేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూ పరిధిలోని ప్రారంభమైన పీజీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ జేఏసీ నాయకులు కంట్రోలర్ రాజ్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈమేరకు నాయకులు మాట్లాడుతూ ఈనెల 11న టీఎస్ సెట్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహిస్తుందని దీనికి చాలా మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. ఇటు సెమిస్టర్ పరీక్ష.. అటూ టీఎస్ సెట్ పరీక్షలు రెండు ఉన్న నేపథ్యంలో ఏ ఒక్కదానికి కూడా పూర్తి స్థాయిలో ప్రిపేర్ కాలేరని అధికారులు వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. రాము, ఎస్ఎస్‌యూఐ నాయకులు సురేందర్, దాస్, వెంకట్, అశోక్ రెడ్డి, రమేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

కోరం లేకుండా ఎన్నిక సరికాదు

స్టేషన్ మహబూబ్‌నగర్: కోరం లేకుండా ఆదివారం అత్యవసర సమావేశమని చెప్పి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌ను ఎన్నుకోవడం సమంజసం కాదని కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం తెలంగాణ చౌరస్తాలోని ఆలయంలో కమిటీ సభ్యులు, వివిధ మండలాల, జిల్లా సభ్యులు మాట్లాడారు. చైర్మన్ ఎన్నిక ఏకపక్షంగా జరిగిందని ఆరోపించారు. తదుపరి సమావేశంలో చైర్మన్ ఎన్నికయ్యే వరకు యధావిధిగా వడ్లశేఖరాచారి గుడి కమిటీ చైర్మన్‌గా ఉంటారని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలోనే కమిటీ ఎన్నిక జరగాలని సభ్యులందరూ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో నర్సింహాచారి, నారాయణచారితోపాటు పట్టణ విశ్వకర్మ మనుమయ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటి పరిధిలోని హరిజనవాడ జిల్లా పరిషత్ హైస్కూల్ ఫుల్ అడిషనల్ చార్జ్ హెచ్ఎంగా గోవింద్‌నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ఉత్తర్వులు జారీ చేశారు. హైస్కూల్ హెచ్ఎంగా ఉన్న ఉమాదేవి గత నెల 31న పదవీ విరమణ పొందటంతో ఆమె స్థానంలో ఎఫ్ఏసీ హెచ్ఎంగా నియమించారు.

ఇద్దరిపై కేసు నమోదు

గండేడ్: భూతగాదాల్లో ఇద్దరిపై పోలీసులు కేసునమోదు చేశారు. వారి కథనం ప్రకారం.. పెద్దవార్వాల్‌కి చెందిన అంజయ్య, తమ్ముడు యాదయ్యకు కొంతకాలంగా భూతగాదాలు ఉన్నాయి. ఈవిషయంలో ఈనెల 5న తమ్ముడు యాదయ్య తాగిన మైకంలో అంజయ్యను తిట్టాడు. దీంతో అతడు ఎందుకు తిడుతున్నావని అడుగగా యాదయ్య అతడి బావ మరిది శ్రీనివాస్ కలిసి అంజయ్యపై దాడికి దిగారు. కట్టెతో, చేతులతో అతడిని కొట్టి గాయపరిచారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దాడికి పాల్పడ్డ ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి వివరించారు.

ముగిసిన కబడ్డీ పోటీలు



మహమ్మదాబాద్: మండల స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17, అండర్ 14 పోటీలను నంచర్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. అండర్ 17 బాలుర విభాగంలో నంచర్ల ఉన్నత పాఠశాల మొదటి బహుమతి సాధించింది. బాలికల విభాగంలో మొదటి బహుమతి నంచర్ల గురుకుల పాఠశాల పొందింది. అండర్ 14లో బాలుర విభాగంలో మొదటి బహుమతి మహమ్మదాబాద్, బాలికల విభాగంలో మహమ్మదాబాద్ కేజీబీవీ సాధించింది. వీరికి బహుమతులు అందజేశారు. పీడీలు శ్రీనివాస్‌రెడ్డి, అహ్మద్‌బిన్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే భవిష్యత్

భూత్పూర్: విద్యార్థులకు చదువుతోనే ఉత్తమ భవిష్యత్ లభిస్తుందని సురక్షా పోలీసు కళాబృందం సభ్యులు తెలిపారు. కొత్త మొల్గర ఉన్నత పాఠశాలలో కళాబృందం, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కొద్దని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. హెచ్ఎం రంగయ్య, కళాబృందం సభ్యులు రాములు, జగదీష్, వరప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



హన్వాడ: మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నుంచి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన జయప్రదతో పాటు తోటు ఉపాధ్యాయ బృందాన్ని సోమవారం ఘనంగా సత్కరించారు. సన్మానం పొందిన వారిలో హెచ్ఎం లక్ష్మణ్‌నాయక్, ఉపాధ్యాయులు సుధ, సరిత, స్వర్ణజ్యోతి, వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు. మాజీ ఎంపీపీ బాల్‌రాజు, నాయకులు శ్రీనివాసులు, కృష్ణయ్య, సుధాకర్, రమేష్, మాధవులు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును పొందిన కవితను సోమవారం మండలంలోని పెద్ద రాజమూర్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు.

ఎక్కువ నిధులు కేటాయించాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పాలమూరు పట్టణంలో పెరుగుతున్న నాభాను దృష్టిలో ఉంచుకుని ఎక్కువ నిధులు కేటాయించాలని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో కేంద్ర 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్‌ను కలిసి విన్నవించారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. ఇకనైనా అదనపు గ్రాంట్స్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు న్యూరిషి విద్యార్థి

మహబూబ్‌నగర్ క్రీడలు: హన్మకొండలో ఈనెల 14 నుంచి రెండు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీకి జిల్లా కేంద్రంలోని న్యూరిషి హై స్కూల్ విద్యార్థి పి.చరణ్ నాయక్ ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ మేరకు సోమవారం విద్యార్థిని పాఠశాలలో అభినందించారు. యాజమాన్యం పూజిత మోహన్‌రెడ్డి, వెంకటయ్య చంద్రకళ, ప్రవీణ్ శిరీష, కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు పీఈటీ విష్ణు తదితరులు ఉన్నారు.

పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

రాజాపూర్: వర్షం సాకుతో కాలుష్యపు జలాలు వదులుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మండల పరిధిలోని రాయపల్లి రైతులు సోమవారం ఎస్పీ జానకికి ఫిర్యాదు చేశారు. తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాలుష్యపు జలాలు తాగి నోరులేని జీవాలు సైతం మృత్యువాత పడ్డాయని వాపోయారు.

పండ్ల మొక్కల పంపిణీ

హన్వాడ: నాగినోనిపల్లిలో సోమవారం పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఐసీఐసీఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తహసీల్దార్ కిష్ట్యనాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏఆర్ఐ సాధిక్, రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి ఉమేష్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధులు అఖిల, మురళీ, రవికుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాస్తారోకో


రోడ్డుపై బైఠాయించిన పాడిరైతులు, నాయకులు

మిడ్జిల్: పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో జడ్చర్ల –కల్వకుర్తి ప్రధాన రహదారిపై.. బీఆర్ఎస్, బీజేపీల ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించారు. బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రాజునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ సుదర్శన్, నాయకులు రవిగౌడ్, నారన్‌రెడ్డి, తిరుపతి, వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జగన్‌గౌడ్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు మరమ్మతు చేపట్టాలి

భూత్పూర్ : ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న చెరువులను గుర్తించి వెంటనే మరమ్మతు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. సోమవారం భూత్పూర్‌లోని ఊరచెరువును ఆకస్మికంగా పరిశీలించారు. చెరువు ఆయకట్టు, నీటి నిల్వ సామర్థ్యం, రైతుల సాగు వివరాలను తహసీల్దార్ రాజును అడిగి తెలుసుకున్నారు. నివేదిక అందజేయాలని సూచించారు.

టీబీ వైద్యశిబిరం



నవాబుపేట: చౌడూర్‌లో మండల వైద్య సిబ్బంది సోమవారం టీబీ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వ్యాధిపై అవగాహన కల్పించారు. 112 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 21 మంది అనుమానితులకు కళ్లె పరీక్షలు నిర్వహించారు. ఎంపీహెచ్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పరామర్శ

దేవరకద్ర: బస్వాయపల్లికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు గుడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి (34) ఆకస్మిక మృతితో మండలంలో పలువురు నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి వచ్చి శ్రీనివాస్‌రెడ్డికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

పాలమూరులో కొండచిలువ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక శ్రీనివాస కాలనీ (వార్డు నం.6) లోని ఊరగుట్ట ప్రాంతంలో సోమవారం ఉదయం భారీ కొండచిలువ కనిపించడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. గుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్దకు అది రాగా యువకులు గమనించి వెంటనే కొట్టి చంపేశారు. సమీపంలోనే చెరువు, పొలాలతో పాటు గుట్ట ఉండటంతో అది బయటకు వచ్చి ఉంటుందని వారు తెలిపారు. కాగా, ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: రాంచంద్రాపూర్ అంగన్‌వాడీలో సోమవారం పోషణ్ మాసం నిర్వహించారు. సీడీపీఓ శైలజ మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. డాక్టర్ సంగీత ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. సూపర్‌వైజర్ సరిత, సెక్రటరీ కృష్ణవేణి, పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేకపూజలు



దేవరకద్ర: ప్రసిద్ధి చెందిన చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేక వస్త్రంతో అలంకరించారు. అదేవిధంగా దేవరకద్ర మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి మహ్మదాబాద్ మండలానికి చెందిన గద్దె రాజేశ్ తన వంతుగా రూ.15,116 లను సోమవారం పూజారి నాగరాజుస్వామికి అందజేశారు.

విరాళాల సేకరణ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు వరదల్లో సర్వస్వం కోల్పోయిన బాధితుల సహాయార్థం సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో విరాళాలు సేకరించారు. మొదటి రోజు మొత్తం రూ.12,500 దాతలు అందజేశారని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 10, 11వ తేదీల్లోనూ ఈ విరాళాలు సేకరిస్తామన్నారు.

కూలిన పాత ఇల్లు




మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ/హన్వాడ: 44వ వార్డు పరిధిలోని రవీంద్రనగర్‌లో సత్యనారాయణ ఇల్లు కూలింది. దీంతో ఇంట్లో ఉన్న ముగ్గురికి ప్రమాదం తప్పింది. సంఘటన స్థలాన్ని పరిశీలించి వారిని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పరామర్శించారు. అలాగే హన్వాడ మండలం కొత్తపేటలో పత్తి బుచ్చమ్మ ఇల్లు కూలింది. గోడ బయటి వైపు ఒరగడం వల్ల ఆ సమయంలో ఇంట్లో నిద్రలో ఉన్న కుటుంబీకులకు ప్రమాదం తప్పింది.

మాజీ మంత్రికి సతీ వియోగం

జడ్చర్ల: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి డాక్టర్ శ్వేత అనారోగ్యంతో మరణించారు. చెన్నై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె సోమవారం రాత్రి మృతి చెందిందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో ఆమె మృతదేహాన్ని హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలించి.. అక్కడి నుంచి స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచకి తీసుకురానున్నారు. మంగళవారం ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు. శ్వేత మరణం పట్ల బీఆర్ఎస్ నాయకులు సంతాపం ప్రకటించారు.

శుభకర.. విఘ్నేశ్వర..


పాత గ్రంథాలయం చౌరస్తాలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్


రాంమందిర్ చౌరస్తాలో..


మహేంద్రసంఘం ఆధ్వర్యంలో..


పాన్‌చౌరస్తాలో..


కాశీకాపుడి సంఘం ఆధ్వర్యంలో..

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకొంటున్నాడు. ఈమేరకు అన్నం పరబ్రహ్మ స్వరూపమని కలెక్టర్ విజయేందిర అన్నారు. కలెక్టరేట్‌లో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వయంగా కలెక్టర్ భోజనం వడ్డించారు. అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్ మోహన్‌రావు, ఏఓ శంకర్, టీజీఓ అధ్యక్షుడు రాజ్‌గోపాల్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రం రైల్వే స్టేషన్ చౌరస్తాలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నరేష్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్, నగేష్, మహేష్‌కుమార్, శ్రీను, రాజు, శేఖర్, రమేష్, శ్రీనివాసులు, తిరుపతయ్య, చిన్న తదితరులు పాల్గొన్నారు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు భక్తులు పూజలు చేస్తున్నారు. గణేష్ మండపాల వద్ద రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా దాతలు అన్నదానం చేస్తున్నారు. దేవరకద్ర మండల కేంద్రంలోనూ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి.


రాంనగర్‌లో..


బ్రాహ్మణవాడిలో..


క్లాక్‌టవర్ చౌరస్తాలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో..


అడ్డాకులలో పూజలు..


దేవరకద్రలో..

నాగసాల చెరువు పరిశీలన



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలో వినాయక నిమజ్జనం కోసం నాగసాల చెరువును సోమవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ రాజయ్య, సీఐ ఆదిరెడ్డిలు పరిశీలించారు. కొన్నేళ్లుగా వినాయకులను నాగసాల చెరువులోనే నిమజ్జనం చేస్తూ వస్తున్నారు. అయితే గ్రామస్తుల నుంచి వ్యతిరేకత వస్తుండటంతో ఈ పర్యాయం కావేరమ్మపేట నల్లచెరువు మినిట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేయాలని అధికారులు భావించారు. నల్లచెరువు వద్ద నిమజ్జనం కోసం వాహనాల రాకపోకలకు అనువుగా లేకపోవటంతో తప్పనిసరిగా నాగసాల చెరువునే ఎంపిక చేయాల్సి వస్తోందన్నారు. నీళ్ల పుష్కలంగా ఉండటంతో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.